జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 27-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 550 పేజీలు: 4 వెల : రూ.7



# 19 ఏళ్లకే.. 18 పెళ్లిళ్లు!



* పెళ్లికాని ప్రసాదులకు పిచ్చెక్కించిన నిత్య పెళ్లి కూతురు
* పెళ్లయిన వారం రోజులకే డబ్బులతో పరార్
* ఇచ్ఛాపురం పోలీసులకు ఫిర్యాదు

**శ్రీకాకుళం క్రైం, డిసెంబర్ 26 (వార్త):** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పట్టణంలోని కర్జీ వీధికి చెందిన ముత్తిరెడ్డి వాణి(19) వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. నిత్య పెళ్లి కూతురుగా ఇపుడు ఆమె వార్తల్లోకి ఎక్కింది. తన మేనత్త యంపాడ సంధ్యతో కలిసి పెళ్లి పేరిట మగవారిని నమ్మించి మోసగించడం ప్రవృత్తిగా పెట్టుకుంది వాణి. పెళ్లి కానీ ప్రసాదులను ఎంచుకొని వారి నుంచి ఎదురు కట్నం తీసుకొని పెళ్లికి సిద్ధం అవుతుంది. తీరా పెళ్లయ్యాక వారం రోజుల్లోనే చెప్పచెయ్యకుండా పరారవుతుంది. ఇటీవల శ్రీకాకుళం జిల్లా సోంపేటలోని దుర్గాదేవి ఆలయంలో కర్ణాటకకు చెందిన వ్యక్తినీ పెళ్లి చేసుకుని అతనికి హ్యాండ్ ఇచ్చింది. వివాహం అనంతరం వరుడు సొంత ఊరు కర్ణాటక వెళుతున్న క్రమంలో శ్రీకాకుళం జిల్లా పలాసలో వరుడుతో కలిసి ట్రైన్ ఎక్కిన ఆమె విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద బాత్ రూమ్‌కి వెళ్లొస్తానని చెప్పి వెళ్ళి ట్రైన్ దిగి ఎస్కేప్ అయింది. తర్వాత ఆమె ఏమైందా అని ఆందోళనకు గురైన వరుడు, అతని కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతకగా ఇచ్ఛాపురంలోని మేనత్త ఇంటికి చేరుకున్నట్టు తెలిసింది. అయితే అప్పటికే వాణికి వరుడు తరుపు వారు లక్ష రూపాయలు ఎదురు కట్నంతో పాటు బట్టలు, ఇతర ఖర్చుల నిమిత్తం డబ్బులు వాణికి ఇచ్చారు. ఇంకేముంది వీటిన్నింటి పట్టుకొని పరారైంది వాణి.. ఇక వాడి జాడకోసం వెతుకుతున్న వరుడి కుటుంబ సభ్యులు ఆమె మేనత్తను సంప్రదించగా వాణి అసలు వ్యవహారం అంతా బయట పడింది. విషయం తెలిసి కంగుతిన్న వరుడి కుటుంబ సభ్యులు.. వాణి మేనత్త సంధ్యను నిలదీయగా వారి డబ్బులు వారికి ఇచ్చేస్తామని చెప్పారు. కట్‌చేస్తే చెప్పాపెట్టకుండా అక్కడి నుంచి ఎస్కేప్ అయ్యారు. దీంతో గురువారం వాణి వల్ల మోసపోయిన బాధితులు నాగి రెడ్డి, కేశవ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఇప్పటి వరకు ఆమె ఎనిమిది మందిని పెళ్లిళ్లు చేసుకున్నట్టు ఫోటోలను, వీడియోలను సంపాదించి ఆధారాలుగా పోలీసులకు వాటిని అందజేశారు. అయితే బాధితుల ఫిర్యాదుపై ఇచ్ఛాపురం పోలీసులు విచారణ జరుపుతున్నారు. వాణి తల్లి చిన్నప్పుడే మృతి చెందటం తండ్రి పెద్దగా ఆమెను పట్టించుకోకపోవడంతో మేనత్త సంధ్య ఆమెను చేరదీసింది. సంధ్య గతంలో మైనర్ కావడంతో పెళ్లి పేరిట ఆమె ఇంతమందిని మోసగించినా వారెవరు గతంలో పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కలేదు. అయితే ఇప్పుడు ఆమె వయసు 19 ఏళ్ళు కావడంతో ఆమె పెళ్ళిళ్ళ వ్యవహారాలన్నీ బయటకు వస్తున్నాయి.

## మీ చేతికి.. మీ భూమితో..
# భూ సమస్యలు పరిష్కారం

* గత తప్పిదాల వల్ల నిషేధిత జాబితాలోకి వెళ్లిన భూములకు త్వరలో విముక్తి * శ్రీకాకుళంలో '22ఏ భూస్వేచ్ఛ' డ్రైవ్‌ను ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు * జడ్పీలో కలెక్టర్, ఆర్డీవోలతో కలిసి వినతులు స్వీకరించిన మంత్రి * నేరుగా రెవెన్యూ అధికారుల సమక్షంలోనే బాధితుల అభ్యంతరాల పరిశీలన

**శ్రీకాకుళం, డిసెంబరు 26(వార్త):** ప్రజలు తమ భూసమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఇకపై ఉండదని, ముఖ్యంగా 22ఏ భూ సమస్యల నుంచి రైతులకు, సామాన్యులకు విముక్తి కలిగించి, వారి భూమిపై వారికి పూర్తి హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీ చేతికి మీ భూమి - 22ఏ భూ స్వేచ్ఛ' ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రీవెన్స్‌కు వస్తున్న వినతుల్లో 90 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయన్నారు. వీటిని పరిష్కరించేందుకు వీఆర్వో స్థాయి నుంచి కలెక్టర్ వరకు యంత్రాంగమంతా ఒకేచోట చేరి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. భూ సమస్యలను శాశ్వతంగా తగ్గించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి తహసిల్దార్లకు, ఆర్డీవోలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తూ జీవో జారీ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రతిరోజూ తన లాగిన్ ద్వారా ఈ సమస్యల పరిష్కార పురోగతిని పర్యవేక్షిస్తున్నారని, న్యాయపరమైన చిక్కులు ఉన్నవి మినహా మిగిలిన ప్రతి సమస్యను పరిష్కరించి రికార్డులను అప్‌డేట్ చేయాలని ఆదేశించారని మంత్రి పేర్కొన్నారు. గతంలో అనేక గ్రామాలు మొత్తం 22ఏ పరిధిలోకి వెళ్లాయని, వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జిరాయితీ భూములను కూడా రీ-సర్వే పేరుతో 22ఏలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు తమ అవసరాలకు భూమి అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును 'ఈ-ఆఫీస్' ద్వారా నమోదు చేసి, ఇక్కడే ఉన్న అన్ని స్థాయిల అధికారులు తక్షణమే పరిష్కరిస్తారని తెలిపారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్‌లో భాగంగా మంత్రి చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు భూ విముక్తి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తొలి పత్రాన్ని అందుకున్న సంతబొమ్మాలి మండలం దండు గోపాలపురానికి చెందిన మల్లా భారతమ్మ మాట్లాడుతూ మా జిరాయితీ భూమి ఎన్నో ఏళ్లుగా 22ఏలో చిక్కుకుపోయిందని, దీని కోసం ఎంతో కాలంగా పోరాడుతున్నామన్నారు. నేడు మాతో పాటు మా సర్వే నంబర్‌లోని 19 మందికి విముక్తి లభించిందని, ప్రభుత్వానికి, మంత్రికి, కలెక్టర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సోంపేట మండలానికి చెందిన సనపల వాసుదేవరావు, మందసకు చెందిన జుత్తు తారకేశ్వరరావు, ఎచ్చెర్ల మండలానికి చెందిన కొణతల అప్పారావు తదితరులకు వేదికపై ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లావణ్య, పద్మావతి ఆర్డీవోలు సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు, ఎండోమెంట్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖాధికారులు, వీఆర్ఓలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






## గంజాయి రహిత
# శ్రీకాకుళంగా తీర్చిదిద్దుదాం

* 115 హాట్‌స్పాట్లలో సీసీ కెమెరాలతో నిఘా * సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద 24 గంటలపాటు తనిఖీలు * కళాశాలల్లో ప్రతి శనివారం అవగాహన సదస్సులు * మెడికల్ షాపుల్లో ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తే చర్యలు * జిల్లా ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్ బలోపేతం * ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి

**శ్రీకాకుళం, డిసెంబరు 26(వార్త):** శ్రీకాకుళం జిల్లాలో మాదకద్రవ్యాల మహమ్మారిని రూపుమాపి, యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కేవీ మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్' (ఎన్కార్డ్) సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 115 గంజాయి హాట్ స్పాట్లను గుర్తించామని, ఈ ప్రాంతాల్లో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నాగావళి తీర ప్రాంతాల్లో నిఘా కోసం ప్రత్యేకంగా కెమెరాలు అమర్చుతున్నామని తెలిపారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తూ డ్రోన్లు, స్నిఫర్ డాగ్స్ సాయంతో మారుమూల ప్రాంతాలను జల్లెడ పడుతున్నామని వెల్లడించారు. మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్' ద్వారా అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ వివరించారు. ప్రతి మండలం నుంచి ఎంపిక చేసిన 31 మంది మాస్టర్ ట్రైనర్లు యువతను చైతన్యపరుస్తారని, కాలేజీల్లో 'ఈగిల్ క్లబ్'ల ద్వారా ప్రతి శనివారం సదస్సులు నిర్వహించాలని సూచించారు. మెడికల్ షాపుల్లో నిద్రమాత్రలు, మత్తు కలిగించే మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్‌ను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నవంబర్ నెలలో జిల్లాలో 175 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 14 మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు. గంజాయి విక్రేతలపైనే కాకుండా, పాత నేరస్తులపై కూడా నిరంతరం నిఘా ఉంచి వారం వారం వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర రెవెన్యూ ఇంటిలిజెన్స్ డిప్యూటీ డైరెక్టర్ పూజా రాణి పుండ్కర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి కట్టడికి తీసుకుంటున్న చర్యలపై నివేదికలు పరిశీలించారు. నేరగాళ్లు నూతన పంథాలో గంజాయి రవాణా చేస్తున్నారని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అరుదైన జంతువుల, వాటి చర్మం, గోళ్ళు, కొమ్ముల అక్రమ రవాణా సమాచారాన్ని చేరవేయాలని ప్రజలను కోరారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణ మూర్తి, జిల్లా రవాణా అధికారి విజయ సారథి, ఎక్సైజ్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, డ్రగ్ కంట్రోల్ అథారిటీ, మున్సిపల్, పంచాయతీ రాజ్ తదితరు శాఖల అధికారులు హాజరయ్యారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

**జి.సిగడాం, డిసెంబరు 26(వార్త):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో జి. రామకృష్ణారావు అన్నారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు సర్పంచ్ ప్రతినిధి ముద్దాడ గౌరీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి తులసీ ప్రసాద్ సాహు పర్యవేక్షణలో శుక్రవారం మండలంలోని అన్ని విధుల్లో పారిశుధ్య కార్మికుల చేత డ్రైనేజీల్లోని మురుగును తొలగించి శుభ్రం చేశారు. తాగునీటి ట్యాంకు, బావులు, బోర్లుల్లో క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ నిర్వహించారు. వీధులు, రహదారులకు ఇరువైపుల ఉన్న చెత్తను శుభ్రం చేసి ట్రాక్టర్ సహాయంతో చెత్త నుంచి సంపద కేంద్రాలకు, దూర ప్రాంతాలకు తరలించారు.



## జ్ఞానభారతిలో వీర బాల దివస్




**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు జ్ఞాన భారతీ పాఠశాలలో పాఠశాల కార్యదర్శి సీఈవో జోహార్ ఖాన్ అధ్యక్షతన వీర బాల దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించరు. ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని భారీ టీవీ తెరల ద్వారా అన్ని తరగతుల్లోని విద్యార్థులు వీక్షించారు. విద్యాశాఖ సూచనల మేరకు వివిధ తరగతుల వారికి వ్యాసరచన పోటీలను నిర్వహించారు విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండ, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు విప్ శంకుస్థాపన



**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీ లో నూతనంగా స్థాపిస్తున్న, టైం అండ్ టార్గెట్ వెల్డింగ్ ఇన్స్టిట్యూట్‌ను ప్రారంభించారు. మరియు సామజిక ఆసుపత్రిలో పోస్టుమార్టం భవనానికి శంకుస్థాపన చేశారు. రూ 12.50 లక్షలతో నూతన జనరేటర్ మరియు రూ18 లక్షలతో అల్ట్రా సౌండ్ పరికరాన్ని ప్రారంభోత్సవ చేశారు.కార్యక్రమం లో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, ఆసుపత్రి సూపరెండేంట్ పాతిర్ల దేవేందర్ రెడ్డి,జనసేన నాయకులు దాసరి రాజు, తెలుగుదేశం అధ్యక్షుడు పత్రి తవిటయ్య, కోటి, ఆసి లీలా రాణి,జానీ, పద్మనాభం, డిల్లీ రావు లుపాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు, కౌన్సెలర్ లు, ఇంచార్జి కౌన్సిలర్ లు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 28న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సోంపేట, డిసెంబరు 26(వార్త):** సోంపేటలో శుక్రవారం జరగాల్సిన విద్యుత్ శాఖ ఆర్డిఎస్ఎస్ పనులు అని వార్య కారణాల వలన వాయిదా వేసినట్లు పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యగ్నేశ్వర రావు తెలిపారు. ఈ పనులను 28న ఆదివారం నిర్వహించనున్నందున సోంపేట పట్టణం అలాగే బిరుసువాడ ఫీడర్లపై విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## టెన్త్ స్టడీ అవర్ పరిశీలన



**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** కోళిగాం పాఠశాల, ఇచ్ఛాపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల 100రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఉదయం కొలిగాం స్టడీ అవర్ ను సాయంత్రం స్లిప్ టెస్ట్ నిర్వహణ తీరును ఎం ఈ వో కురమాన అప్పారావు పర్యవేక్షించారు. విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత దిశగా ప్రణాళిక ఏర్పరచుకొని అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను సూచించారు. విద్యార్థులు సమగ్రతగా అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించుకుని ప్రతి అంశాన్ని సక్రమంగా తెలుసుకోని పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకొరకు సమాయత్తం కావాలని దిశానిర్దేశం చేశారు. మధ్యాహ్నం ముత్యాలమ్మ పాఠశాలను సందర్శించి అభ్యాసన సామర్థ్యాలు విద్యార్థులవారి పరిశీలించి ప్రతి విద్యార్థి దారలంగా చదవడం రాయడం గణితంలో చతుర్విద ప్రక్రియలు సరళంగా చేయగలిగేటట్లు సమాయత్తం చేయాలని ఉపాధ్యాయులను సూచించారు. 5 వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి ఆంగ్ల భాషలో మెలకువలు నేర్పారు.

## తిరుపతి లో అలరించిన నృత్యాలు

**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** స్వేచ్ఛా నృత్య తరంగిణి నాట్య కళాకారులు తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో శ్రీకృష్ణ నాటరాజలయం అకాడమీ వారి ఆధ్వర్యంలో తిరుపతి నృత్యోత్సవం 2025 3వ భారత్ కల్చరల్ డాన్స్ ఫెస్టివల్‌లో నృత్యాలతొ అలరించారు. అవార్డు 2025 శ్రీకృష్ణ నాట్య మధుబాల శ్రీకృష్ణ నాట్య ముద్రిత తిరుపతిలో నిర్వహిస్తున్నారు .ఈ కార్యక్రమాలు లో స్వేచ్ఛా నృత్య తరంగిణి బృందం 25 వ తేదీన ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డులు అందుకున్నరు. అకాడమీ అధ్యక్షులు కే గోవిందరావు డి. శిరీష పట్నాయక్. లకు నాట్య స్రష్టా అవార్డులు కళాకారులు టీ చైత్ర. భవ్య శ్రీలమ్మాయి. జై మాన్విష. డి యశోద. బి ఎస్విత. కే శ్రావణి లకు శ్రీకృష్ణ నాట్య మధుబాల అవార్డులు అందజేశారు.ముఖ్య అతిథులు పోకల అశోక్ కుమార్ ఎక్స్ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నెంబర్ శ్రీకృష్ణ నాటరాజలయం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య చార్య కొండా రవి చేతులమీద అవార్డులు అందుకున్నారు. నాట్య కళాకారులకు నాట్య గురువు మంగి దివ్య అకాడమీ అధ్యక్షులు కే గోవిందరావు కోశాధికారు మంగి దలమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమాలు మహతి ఆడిటోరియం తిరుపతిలో నిర్వహించారు.




# మీ చేతికి మీ భూమి అందించడమే లక్ష్యం

### -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, డిసెంబరు 26 (వార్త):** శ్రీకాకుళంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన "మీ చేతికి మీ భూమి - 22ఏ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ కార్యక్రమం రైతులు, భూస్వాములకు ఎంతో ప్రయోజనకరమని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా 22ఏ కింద నమోదైన భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. భూ సంబంధిత అడ్డంకులను తొలగించి ప్రజలకు తమ భూములపై సంపూర్ణ హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని భూ సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో జలుమూరు మండలం శ్రీముఖలింగం రెవెన్యూ గ్రామంలో సర్వే. నంబర్ 63లో దాదాపు 20 ఎకరాలు, సర్వే. నంబర్ 80లో 5 ఎకరాలు, సర్వే నంబర్ 54 లో 10 ఎకరాలు, సర్వే నంబర్ 64లో దాదాపు 5 ఎకరాలు నేటికీ జిరాయతీ భూములుగా రెవెన్యూ రికార్డులులో 5 దశాబ్దాలుగా ఉన్నా, సాగు చేస్తున్న రైతులు పేరు మీద పాస్ పుస్తకాలు, 1-బిలు, అడంగల్ ఉన్నాయి. భూమి పన్ను ఈ రోజు వరకు వారే చెల్లిస్తున్నారు. కానీ 2016 నుంచి ఈ భూములు కొనుగోలు, అమ్మకాలు గానీ జరగడం లేదని రైతులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రజాప్రతి నిధులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

## ఘనంగా లైటింగ్ అండ్ సౌండింగ్ అసోసియేషన్ వార్షికోత్సవం



**సోంపేట, డిసెంబరు 26(వార్త):** సోంపేటలో శ్రీ వినాయక లైటింగ్ అండ్ సౌండింగ్ ఓనర్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవ మహాసభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మందస మండలాలకు సంబంధించిన ఈ అసోసియేషన్ అధ్యక్షులు జక్కం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ మండలాలతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన చీకటి గులంత్ర గంజాం ప్రాంతాల నుంచి అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి, అలాగే శ్రీకాకుళం నరసన్నపేట ఆమదాలవలస తదితర ప్రాంతాల నుంచి లైటింగ్ అండ్ సౌండింగ్ నిర్వాహక యజమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆద్యంతం ఎంతో హుందాగా అనేక సమస్యలపై చర్చిస్తూ సభ్యుల ఐక్యత, బీమా ప్రయోజనాలు, సంఘ సభ్యత్వాలు, సంఘ ప్రయోజనాలు మొదలైన అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వక్తలు మాట్లాడుతూ ఐదు మండలాల వినాయక అసోసియేషన్ 15 ఏళ్లుగా కలసికట్టుగా ఉంటూ ఏ సమస్య వచ్చినా సమైక్యంగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతూ ఉండడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో మనలాంటి కార్మికుల ఐక్యత కోసం అసోసియేషన్ ద్వారా ప్రయత్నాలు జరగాలని సూచించారు. మారుతున్న పరిస్థితులలో ఈవెంట్ల ద్వారా పెద్ద యజమానులు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు చిన్నవారిని కూడా భాగస్వాములు చేసి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు ఘనంగా సన్మానాలు చేశారు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అసోసియేషన్ గౌరవ సభ్యులు బల్ల ఈశ్వరరావు, వినాయక అసోసియేషన్ ప్రతినిధులు సంగారు గోవిందు, ఆనంద్ బెహరా, అభిమన్య సాహు, రట్టి వైకుంఠ రావు, గేదెల అప్పన్న, సోమేశ్, వేణు, దున్న రామారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జలుమూరు కేజీబీవీలో ఆడపిల్లల రక్షణపై సదస్సు



**జలుమూరు, డిసెంబరు 26(వార్త):** జలుమూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో "ఆడపిల్లలను చదివిద్దాం-ఆడపిల్లలను రక్షిద్దాం" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆడపిల్లల విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రతి బాలికకు భద్రతతో కూడిన విద్యావకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు. బాలికలు తమ హక్కులు తెలుసుకుని, ఎలాంటి సమస్యలు ఎదురైనప్పటికీ భయపడకుండా ముందుకు రావాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలు, బాలికలకు అందుతున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మునికోటి దాంబాబు, ఎంపీడీవో, ఈఓపీఆర్డీ, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ డంలో పాఠశాల సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

## 12న రాజాంలో సిక్కోలు కళా జాతర

**సోంపేట, డిసెంబరు 26(వార్త):** సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక , రైతు సంఘం , ప్రజల సౌజన్యంతో జనవరి 12 వ తేదీన రాజాం లో సిక్కోలు కళా జాతర నిర్వహిస్తున్నామని నిర్వహణ కమిటీ ప్రతినిధులు తెలిపారు... తెలంగాణ, ఒడిశా, ,ఆంధ్ర, రాష్ట్రాల నుండి పలువురు ప్రముఖ కళాకారులు వచ్చి ఉదయం ఏడు గంటల నుండి రాత్రి పది గంటల వరకు జానపద కళాకారులచే కళా జాతర కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

రాజాం గ్రామ దేవత ఆలయ ప్రాంగణంలో కరపత్ర ఆవిష్కరణను సామాజిక స్పృహ కలిగిన కళా పోషకాలు జీకే నాయుడు జుత్తు మాధవరావు, సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక అధ్యక్షులు మామిడి కృష్ణారావు, కోశాధికారి గోరకల లోకేశ్వరరావు, గౌరవాధ్యక్షులు డాక్టర్ కుమార్‌నాయక్, గౌరవ సలహాదారులు రాపాక ధనరాజు, దున్న రామారావు, మడియ వాసు, మచ్చ జోగారావు , తెప్పల అప్పారావు, రాజాం గ్రామ పెద్దలు డొక్కరి పాపారావు, దుమ్ము లక్ష్మణరావు, గూడ తాతారావు, దున్న శ్రీనివాసరావు, యజ్జల భీమారావు, డొక్కరి జానకిరావు తదితరులు పాల్గొన్నారు



## చల్లపేటలో కృష్ణచైతన్య జన్మదిన వేడుకలు



**జలుమూరు, డిసెంబరు 26(వార్త):** చల్లపేట జంక్షన్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జలుమూరు మండల ఎంపీపీ వాన గోపి ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా జరిపారు. ముందుగా చల్లపేట సంతోషిమాత ఆలయంలో డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాన గోపి మాట్లాడుతూ, ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్న యువనాయకుడు కృష్ణచైతన్య మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువనేత పుట్టినరోజును పురస్కరించుకుని ఎంపీపీ వాన గోపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలకు భోజన ఏర్పాట్లు చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జలుమూరు మండల పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చల్లపేటలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు, డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యకు ఉన్న ప్రజాదరణకు నిదర్శనంగా నిలిచాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు పదోన్నతి



**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** ఇచ్ఛాపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న మినీ అంగన్ వాడీ కార్యకర్తలు ను మెయిన్ అంగన్ వాడీ కార్యకర్తలు గా అప్ గ్రేడ్ చేసారు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ చేతుల మీదుగా మినీ అంగన్వాడి కార్యకర్త నుంచి మెయిన్ అంగనవాడి కార్యకర్తగా అప్రిడేషన్ చేసిన 8 మంది కార్యకర్తలుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై అవగాహన




**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** ఎయిడ్స్ పై వై సి బి ట్రక్కర్ ఆధ్వర్యం లో హైస్కూల్ మరియు జూనియర్ కాలేజీ లో అవగాహనా సదస్సు నిర్వహించారు.సూర్యకుమారి కళా బృందం ,బుర్ర కథ రూపం లో పై సందేహాలు తీర్చారు.హెచ్ ఐ వి పట్ల సందేహాలు ఉంటే 1097 కు కాల్ చేసి తెలుసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ దేవేంద్ర రెడ్డి.పీఎం మాధవరావు, ప్రిన్సిపాల్ శరత్ బాబు, సురేష్ కుమార్, సూర్యారావు, వెంకటరావు, కౌన్సెలర్ రాజశేఖర్, రవికుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** దనాలమ్మ తల్లి టాటా మ్యాజిక్ యూనియన్ వారు రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డిని, ఎమ్మెల్యే అశోక్‌బాబును శుక్రవారం కవిటిలోని విప్ కార్యాలయంలో సన్మానించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కాశీబుగ్గ డి.ఎస్.పి గా షేక్ షాహబాజు అహ్మద్



**పలాస, డిసెంబరు 26(వార్త):** కాశీబుగ్గ నూతన డి.ఎస్.పిగా పదవి బాధ్యతలు చేపట్టిన షేక్ షాహబాజు అహ్మద్. గతంలో పాడేరు డి.ఎస్.పిగా పనిచేస్తూ కాశీబుగ్గ డి.ఎస్.పి కార్యాలయంకు శుక్రవారం బదిలీపై వచ్చారు. గతంలో కాశీబుగ్గ డిఎస్పీగా పనిచేసిన ఎం వెంకట అప్పారావును విఆర్ కు బదిలీపై వెళ్లారు. నూతన డి.ఎస్.పిగా విచ్చేసిన షేక్ షాబాజు అహ్మద్ బాధితులు చేపట్టి విలేకరులతో మాట్లాడారు. డీఎస్పీ మాట్లాడుతూ గతంలో పాడేరు డిఎస్పీగా పనిచేసి ఈనెల 22వ తేదీన కాశీబుగ్గ డి.ఎస్.పిగా ప్రభుత్వ ఉత్తర్వులు అందుకున్నట్ల తెలిపారు. డివిజన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలు గుర్తించినప్పటికీ డివిజన్లోని సిఐలు, ఎస్ఐలు, ఎస్పీ ఆదేశాలతో అందరితో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇచ్చాపురం నుంచి జాతీయ రహదారి కాశీబుగ్గ వరకు ఉండడంతో కొన్ని రహదారుల ప్రమాదాలు జరుగుతున్నాయని దృష్టికి వచ్చేయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. చిన్న చిన్న దొంగతనాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిన నేపథ్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. ఒడిస్సా సరిహద్దుల ఉండడంతో బోర్డర్లో వివాదాలు కొన్ని తన దృష్టికి వచ్చిందని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డిఎస్పీగా పదవిబాధ్యతలు చేపట్టిన కాశీ బుగ్గ సీఐ రామకృష్ణ స్వాగతం పలికారు. డిఎస్పిని మర్యాదపూర్వకంగా పోలీసులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం

**- ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, డిసెంబరు 26(వార్త):** రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాలు లేకుండా స్వచ్ఛమైన సమాజం నిర్మాణం కోసం మన వంతు పాత్ర పోషించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు పోలీస్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభ్యుదయ సైకిల్ యాత్ర పలాస నియోజకవర్గం లోకి ప్రవేశించిన సందర్భంలో వజ్రపుకొత్తూరు మండలం పూండిలో విద్యార్థులతో స్వాగతం పలుకుతూ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి యువతరం నేడు మత్తు పదార్థాలకు బానిసగా మారి ఈ దేశ భవిష్యత్ ను తిరోగమనంలోకి మార్చవద్దని అన్నారు. క్షణికలా ఆనందం కోసం బంగారు భవిష్యత్తు లను నాశనం చేసుకోవద్దని మనవి చేశారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగంపై ఒక యుద్ధమే చేస్తుందని, అందుకు మన అందరం పోలీస్ వారికి అండగా నిలబడి మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా అభ్యుదయ సైకిల్ యాత్ర చేస్తున్న పోలీస్ మిత్రులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా స్పోక్స్ పర్సన్ దువ్వాడ హెంబాబు చౌదరి, వజ్రపుకొత్తూరు మండలం దేశం నాయకులు కర్ని రమణ, బుల్లోజు శశిభూషణ్, డాక్టర్ లీలా కుమారి, రూరల్ పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, వజ్రపుకొత్తూరు, మందస ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**సోంపేట, డిసెంబరు 26(వార్త):** కంచిలి మండలం మఠం సరియాపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి మండల టిడిపి అధ్యక్షుడు మాదిన రామారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నెయ్యిల వీధి నుంచి అధికారి చెరువు వరకు సుమారు 300 మీటర్ల పొడవైన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి కిషోర్ పాడి పురుషోత్తం రామారావు టీవీ రమణ సూర్యనారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ స్కూల్ లో వీర్ బాల దివాస్



**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** స్థానిక శాంతి నికేతన్ స్కూల్లో వీర్ బాల దివాస్ నిర్వహించారు. స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి అధ్యక్షత వహించారు వీర్ బాల దివాస్ సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని డిజిటల్ వీడియో ద్వారా వీక్షించేందుకు ఏర్పాటు చేశారు. అలాగే మూడు నుంచి ఆరు సంవత్సరాల గల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు ఏడు సంవత్సరాల నుండి పది సంవత్సరాల గల విద్యార్థులకు నా కలల భారతదేశం అనే అంశం పై వ్యాసరచన పోటీలు 8 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలు గల విద్యార్థులకు డిజిటల్ ఇండియా అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజేతలకు స్కూల్ చైర్మన్ డి. కృష్ణమూర్తి రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె.సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శాంతి, రవి, జయలక్ష్మి, మీనా, పార్వతి, స్నేహ, సరోజినీ, ప్రమీల, శిరీష ఎస్.పి.యల్స్ జిహారిక, యువ శ్రీ ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియా, సెక్రటరీ డి. హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇచ్ఛాపురం, డిసెంబరు 26(వార్త):** మున్సిపాలిటీ 15వ వార్డు దానంపేట నందు వారం రోజుల క్రితం మరణించిన యువకుడు గంట.ప్రసాద్ ఆకస్మిక మరణం చెందటం వలన ఆ కుటుంబానికి ఉత్కళాంధ్ర ఇనిస్టిట్యూట్ తరుపున 23,000 రూపాయలు కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా మృతుని తల్లి గంట.రాజు కు అందించారు. ఈకార్య క్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయా భాస్కర్ రెడ్డి తో పాటుఉత్కళాంధ్ర సభ్యులుజి కృష్ణ, యూ కాళీ,అర్ పుణ్య వాసు,రఘు,శ్రీను,బుడ్డు తదితరులుపాల్గొన్నారు.

## భక్తి.. ప్రపత్తి.. దేవాలయ సందర్శన



**పలాస, డిసెంబరు 26(వార్త):** భక్తి- ప్రపత్తి- దేవాలయ సందర్శన అనే పేరుతో రామక్రిష్ణపురము శ్రీ సత్యసాయి విద్యావిహార్ ప్రీ -ప్రైమరీలివిద్యార్థిని విద్యార్థులు మందస గ్రామములో గల శ్రీ వాసుదేవాలయము సందర్శించి శ్రీమన్నారాయణ తీర్థప్రసాదాలు స్వీకరించిరి. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు శ్రీ కూర్మనాథస్వామివారు పిల్లలనుద్దేశించి చక్కటి ప్రవచనంచెసిరి. భక్తి అనేది దైవానికి అనుబంధం, ప్రేమ, ఆరాధన భావాలతో కూడిన మార్గమని తెలిపారు. ప్రపత్తి అంటే సంపూర్ణ శరణాగతి, భగవంతునికి తనను తాను అర్పించుకోవడమని, దేవాలయ సందర్శన భక్తి-ప్రపత్తిని పెంపొందించే మార్గంగా పనిచేస్తుందని తెలిపారు. భక్తి అర్థంభక్తి భారతీయ మతాల్లో వ్యక్తిగత దేవునికి ప్రేమ, విశ్వాసం, సేవా భావాలను కలిగి ఉండే మార్గం. నవవిధ భక్తి (శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం) ద్వారా మోక్షం పొందవచ్చునని చెప్పారు. ఈ ఆధ్యాత్మిక యాత్రలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు మాట్లాడుతూ దేవాలయంలోకి ప్రవేశించేసరికి పండ్లు, పూలు తీసుకెళ్లి నైవేద్యం సమర్పించాలని, ప్రదక్షిణ నిదానంగా, అడుగుంచి చేయాలి, మూలమూర్తి ముందు ప్రదక్షిణ లేకుండా దర్శనం చేయకూడదని, ముఖమంటపంలో గోడలకు ఆనుకోకుండా, కాళ్లు వేలాడటం మానుకోవాలని అన్నారు.ఈ యాత్రలో ప్రిన్సిపాల్ ప్రీతీచౌదరి, ఉపాధ్యాయులు అనుదీప్, కల్పన, దంతేస్వరి, జ్యోతి, అర్చన, సునీత, మమతపాల్గొన్నారు.

## తంగివానిపేట అభివృద్ధికి సత్వర చర్యలు

**శ్రీకాకుళం, డిసెంబర్ 26 (వార్త):** నగర కార్పొరేషన్ పరిధిలోని తంగివానిపేట గ్రామ సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గ్రామంలో విస్తృతంగా పర్యటించి, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూటమి నాయకులు, గ్రామస్తులతో కలిసి ప్రతి వీధిని కలియతిరిగిన ఎమ్మెల్యే.. ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పర్యటనలో భాగంగా మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంపై గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. డ్రైనేజీ కాలువల నిర్మాణం, అంతర్గత రహదారుల పునరుద్ధరణ, తాగునీటి ఎద్దడి నివారణ, విద్యుత్ లైన్ల సరిదిద్దడం, పరిసరాల పరిశుభ్రత వంటి ప్రధానాంశాలపై స్థానికులు విన్నవించారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే.. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని, టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పెదపాడు గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

**గార/శ్రీకాకుళం, డిసెంబర్ 26 (వార్త):** శాలిహుండం కొండ పై వెలసిన కాళీయ మర్ధన వేణుగోపాలస్వామి దేవాలయ నూతన పాలకమండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఈ కమిటీ ఒక వారధిలా పనిచేయాలన్నారు. గతంలో ధర్మకర్తగా సుగ్గు మధురెడ్డి చేసిన సేవలను కొనియాడుతూనే, కొత్తగా బాధ్యతలు చేపట్టిన సభ్యులు ఆలయ సంప్రదాయాలను పాటిస్తూ క్షేత్రాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆలయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముఖ్యంగా జాతర సమయాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను, కమిటీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ధర్మకర్త మధురెడ్డి, స్థానిక కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**పోలాకి, డిసెంబరు 26(వార్త):** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి స్పష్టం చేశారు. గురువారం పోలాకి మండలం కత్తిరివానిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే రమణమూర్తి, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ముంగిటకే పాలనను తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రజా దర్బార్‌ల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెల్లివిరిసిన అభిమాన 'చైతన్యం'



**నరసన్నపేట, డిసెంబరు 26(వార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య జన్మదిన వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. యువనేత కార్యక్రమాలకు ప్రత్యక్షంగా హాజరు కాకపోయినప్పటికీ, కార్యకర్తలు, అభిమానులు ఆయనపై తమకున్న అపారమైన ప్రేమాభిమానాలను చాటుకుంటూ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. మబగాం కేంద్రంగా జరిగిన ప్రధాన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పద్మప్రియమ్మ దంపతులు పాల్గొని వేడుకలకు శోభనిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నేతలు కృష్ణచైతన్య రాజకీయ ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన 'స్పెషల్ సాంగ్' సీడీని ఆవిష్కరించారు. యువనేత జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నరసన్నపేటలోని వృద్ధాశ్రమంలో మహిళా నేతలు వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జలుమూరు మండలం చల్లపేట జంక్షన్ వద్ద సంతోషిమాత ఆలయంలో కృష్ణచైతన్య పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోగా, పోలాకి మండలం పిన్నింటిపేట జంక్షన్ వద్ద యువత భారీ కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. నరసన్నపేట పార్టీ కార్యాలయం జనసందోహంతో కిటకిటలాడింది. ధర్మాన కృష్ణదాస్ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల మధ్యే ఉంటున్న కృష్ణచైతన్యకు 2029 ఎన్నికల్లో అవకాశం కల్పించాలని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఆకాంక్షించాయి. యువత, మహిళలు, సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి 'జై ధర్మాన.. జై చైతన్య' నినాదాలతో వేడుకలను ఉత్సాహభరితంగా ముగించారు. నేత లేకపోయినా కార్యకర్తలే సైన్యమై నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలు, నియోజకవర్గంలో కృష్ణచైతన్యకు ఉన్న ఆదరణకు నిదర్శనంగా నిలిచాయి.

## స్కూల్ టీచర్స్ అసోసియేషన్ పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పలాస, డిసెంబరు 26(వార్త):** స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఏ) జిల్లాశాఖ పాకెట్ క్యాలెండర్ ను ప్రముఖ దంతవైద్యులు దువ్వాడ గోపాలకృష్ణ, స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినాన చందనరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మజ్జి చిన్నబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలిపురి విష్ణుమూర్తి రెయిన్ బో హాస్పిటల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ముందుండాలని ఉపాధ్యాయులకు మెరుగైన వైద్యం అందించడానికి ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినాన చందనరావు మాట్లాడుతూ బడి, బాధ్యత, భవిష్యత్తు నినాదంతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్కూల్ టీచర్స్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ద్వారా మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి ప్రధాన్, జిల్లా కార్యదర్శి మెట్ట గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏజిపిగా రాజేశ్వరరావు నియామకంపై హర్షం



**సోంపేట, డిసెంబరు 26(వార్త):** అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బారువాకు చెందిన కాళ్ల రాజేశ్వరరావును ప్రభుత్వం నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బారువ బిజెపి తరఫున శుక్రవారం ఘనంగా సత్కరించారు. రాజేశ్వరరావు సేవలను కొనియాడారు. న్యాయపరంగా పేదవార్గాలు ఎదుర్కొనే సమస్యల విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే సుజాత ఏ భాస్కరరావు పురుషోత్తమ అనిల్ టి లచ్చుమ్మ ఏ పద్మ భువనేశ్వరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ వినియోగంపై అవగాహన



**సారవకోట, డిసెంబరు 26(వార్త):** మహిళలు తమ భద్రతకు శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని శక్తి టీం హెచ్‌సీ మునుకోటి గిరిధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సారవకోట మండలం పెద్దలంబ గ్రామంలో మహిళా సంఘ సభ్యులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శక్తి యాప్ ప్రతి మహిళ తన సెల్‌ఫోన్‌లో తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితులు, ఆపద సమయాల్లో ఈ యాప్ ద్వారా తక్షణమే సహాయం పొందవచ్చని వివరించారు. మహిళల రక్షణకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ అధ్యక్షురాలు అనితతో పాటు శక్తి టీం సభ్యులు పాల్గొని, యాప్ వినియోగ విధానం, లాభాలను మహిళలకు వివరించారు. మహిళలు తమ భద్రత పట్ల అవగాహన పెంచుకొని శక్తి యాప్‌ను వినియోగించాలని నిర్వాహకులు సూచించారు.

## నేడు జడ్పీలో దిశ సమావేశం

**శ్రీకాకుళం, డిసెంబర్ 26 (వార్త):** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా అభివృద్ధి సమన్వయం, మోనటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నామని జిల్లా పరిషత్ సిఈఓ డి.సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10.30 గంటలకు దిశ కమిటీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రామోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546